


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 15-05-2024 సంపుటి : 06 సంచిక : 241 పేజీలు : 8 వెల : రూ 3-00

# కవిత జ్యుడీషియల్ కస్టడీ మే 20 వరకు పొడిగింపు



న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నాయకురాలుకె.కవితజ్యుడీషియల్కస్టడీనిఢిల్లీ కోర్టు మంగళ వారంమే20వరకుపొడిగించింది.ఢిల్లీలిక్కర్ ఎక్సైజ్ పాలసీ 2021-22కి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన ఆరో అనుబంధ ఛార్జిషీట్ పరిశీలనపై వాదనల విచారణను రూస్ అవెన్యూ కోర్టు మే 20కి వాయిదా వేసింది.

# ఏపీలోని పిడుగులతో కూడిన వర్షాలు..



అమరావతి,మే14: ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో బుధవారంనాడు బుధవారంనాడు (మే 15) పిడుగులతో కూడిన వర్షాలు కురవనున్నాయి. అల్లూరి సీతారామరాజు, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.గురువారంనాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.ఉరుములతో కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నాటికి ప్రకాశం జిల్లా కనిగిరిలో 43.5మిమీ,గుంటూరు జిల్లా ఫిరంగిపురం 34మిమీ, ప్రత్తిపాడులో 33మిమీ, అల్లూరి జిల్లా జీకే వీధిలో 30మిమీ,ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో 29మిమీ, నంద్యాల జిల్లా ఆత్మకూరులో 25.5మిమీ, మంగళగిరిలో 25.5మిమీ, పల్నాడు అమరావతిలో 19.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.అలాగే బుధవారంనాడు శ్రీకాకుళం 9, విజయనగరం 12, మన్యం 10, అల్లూరిసీతరామరాజు 3 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. మంగళవారంనాడు అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం, తిరుపతి జిల్లా రేణిగుంటలో 40.6డిగ్రీలు, వైయస్ఆర్ జిల్లా సిద్ధవటంలో 40.3డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లా సీతానగరం, ప్రకాశం జిల్లా మార్కాపురంలో 40.2డిగ్రీలు, ఏలూరు జిల్లా పోలవరంలో 40.1డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.


# ఫారిన్ టూర్‌కు ఏపీ సీఎం జగన్..

జగన్ విదేశీ టూర్‌కు సీబీఐ కోర్ట్ అనుమతి ఇచ్చింది. మే 17 నుండి జూన్ 1 వరకు సీఎం జగన్ విదేశీ టూర్ కు వెళ్లనున్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్ గత రెండు నెలల నుంచి ప్రజల మధ్యే తిరుగుతూ ప్రచారాన్ని హోరెత్తించారు.అయితే మే 13న 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ పూర్తి అయింది. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి. ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత ఖాళీ సమయం, తీరిక దొరకదని భావించి చాలా మంది పొలిటికల్ లీడర్స్ రిలాక్స్ మూడ్ లోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే సీఎం జగన్ కూడా తన సతీమణి వైఎస్ భారతితో కలిసి లండన్ కు వెళ్లనున్నారు. అక్కడ తన కుమార్తెతో సరదాగా గడిపేందుకు కుటుంబంతో కలిసి వెళ్లే క్రమంలో హైదరాబాద్ నాంపల్లి సీబీఐ కోర్టును అనుమతి కోరుతూ పిటిషన్ వేశారు. అయితే దీనిపై గత వారం వాదోపవాదనలు జరిగాయి. మే 15న సీబీఐ కేసు విచారణకు వస్తున్న నేపథ్యంలో అనుమతి ఇవ్వకూడదని సీబీఐ తరఫు న్యాయవాదులు వాదించారు.అయితే సీఎం జగన్ తరఫు న్యాయవాదులు కూడా అందుకు కౌంటర్ చేశారు. జగన్ ఒక రాజకీయ పార్టీని నడుపుతున్నారని, ప్రస్తుతం ఆయన రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారని, ఆయనను నమ్ముకుని ఒక రాష్ట్రంతో పాటు పార్టీ నేతలు ఉన్నారని కోర్టుకు తెలిపింది. దీనిపై వాదనలు విన్న సీబీఐ న్యాయమూర్తి తీర్పును మే 14కు వాయిదా వేశారు. తిరిగి ఈరోజు తీర్పు వెలువరించే క్రమంలో సీఎం వైఎస్ జగన్ కు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. చట్టంలోని రైట్ టు ట్రావెల్ అబ్రాడ్ ప్రకారం బెయిల్ లో ఉన్న వ్యక్తికి అతని పరిస్థితులు, ప్రవర్తనను బట్టి విదేశాలకు వెళ్లేందుకు అవకాశం కల్పించవచ్చని తెలిపింది. దీంతో మే 17 నుంచి జూన్ 1 వరకు లండన్ వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కుటుంబం?తో కలిసి వెకేషన్?కు విదేశాలకు వెళ్లేందుకు సీఎం జగన్ కోరిన అనుమతిని మంజూరు చేసింది. సీబీఐ కేసుల్లో బెయిల్ మీద ఉన్న సీఎం జగన్ ఇప్పటికే చాలా సార్లు ఇలా అనుమతి తీసుకుని లండన్, దావోస్ వెళ్లారు. గతంలో తన



కుమార్తె పెద్ద చదువుల నిమిత్తం ఆమెను లండన్ లో విడిచిపెట్టి వచ్చేందుకు కూడా తోడుగా వెళ్లారు. ఇలా చాలా సార్లు సీఎం జగన్ విదేశాలకు వెళ్లి తిరిగి కోర్టు చెప్పిన గడువులోపు తిరిగి రావడంతో ఈ సారి కూడా విదేశాలకు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కోర్టు.నిన్న జరిగిన ఎన్నికల్లో మండుటెండలు సైతం లెక్కచేయకుండా తనకు ఆశీస్సులు ఇవ్వడానికి సునామీలా తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ట్వీట్ కూడా చేశారు.

# వారణాసిలో ప్రధాని మోదీ నామినేషన్ దాఖిలు




లక్నో, మే 14అతిరథ మహారథులు, రాజకీయ ఉద్దండులు, 12 మంది ముఖ్యమంత్రులు, ఇతర బీజేపీ నేతలు, కార్యకర్తలు సమక్షంలో ప్రధానమంత్రి మోదీ నామినేషన్ ప్రక్రియ అట్టహాసంగా సాగింది. ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు అనంతరం ర్యాలీగా కలెక్టర్ ఆఫీస్ వరకు చేరుకున్న మోది... అక్కడి నుంచి ఒంటరిగానే కార్యాలయంలోకి వెళ్లి నామినేషన్ వేశారు.వరుసగా మూడోసారి వారణాసి నుంచి పోటీ చేస్తున్న నరేంద్రమోదీ... కలెక్టర్ కార్యాలయంలో ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం మోదీపై అజయ్‌రాయ్ అనే కాంగ్రెస్ నేత పోటీలో ఉన్నారు. 2014లో వడోదర, వారణాసిలోపోటీ చేసిన మోదీ 2019, 2024లో మాత్రం వారణాసి నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆరు లక్షలకుపైగా మెజార్టీ వస్తే 2014లో నాలుగు లక్షలకుపైగ మెజార్టీ వచ్చింది.వరుసగా మూడోసారి వారణాసి నుంచి పోటీ చేస్తున్న నరేంద్రమోదీ... కలెక్టర్ కార్యాలయంలో ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం మోదీపై అజయ్‌రాయ్ అనే కాంగ్రెస్ నేత పోటీలో ఉన్నారు. 2014లో వడోదర, వారణాసిలోపోటీ చేసిన మోదీ 2019, 2024లో మాత్రం వారణాసి నుంచి మాత్రమే పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆరు లక్షలకుపైగా మెజార్టీ వస్తే 2014లో నాలుగు లక్షలకుపైగా మెజార్టీ వచ్చింది. మోదీ నామినేషన్ కార్యక్రమాన్ని ముందస్తు ప్రమాణ స్వీకార కార్యక్రంగా నిర్విహిస్తోంది బీజేపీ. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను, మిత్ర పక్షాల ముఖ్యమంత్రులను ఆహ్వానించింది. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలు కూడా కార్యక్రమానికి వచ్చాయి. తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఈ నామినేషన్ ప్రక్రియలో భాగమయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు ఈ ఉదయం ప్రత్యేక పూజలు చేశారు మోదీ. ఉదయం గంగాదేవి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడ వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. గంగాదేవికి చీరసారె సమర్పించారు. అనంతరం క్రూయిజ్‌లో వెళ్లి కాళభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వచ్చిన తర్వాత బీజేపీ ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు ఆరు కిలోమీటర్ల మేర సాగిందీ మోదీ నామినేషన్ ర్యాలీ. ర్యాలీ రథంపై మోదీతోపాటు ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. దారి పొడవునా బీజేపీ శ్రేణులు మేళతళాలు, పూలు, జైజై ధ్వానాల మధ్య మోదీకి స్వాగతం పలికారు. కాల భైరవ ఆలయంలో పూజగంగాసప్తమి రోజున ఏం తలుచుకున్న జరుగుతుందని పండితుల మాటల ప్రకారం మోదీ కాసేపట్లో నామినేషన్ వేయనున్నారు. అంతకంటే ముందు ఆయన అస్సీఘాట్‌లో ప్రత్యేక పూజలు జేశారు. దశ అశ్వమేథ ఘాట్ వద్ద గంగాదేవికి ప్రత్యేక హారతి ఇచ్చారు. వేద పండితులు ప్రత్యేక మంత్రోచ్ఛరణ మధ్య మోదీ గంగాదేవికి చీరసారే సమర్పించి ఆశీర్వచనం తీసుకున్నారు.అక్కడి నుంచి కాల భైరవ ఆలయానికి వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అక్కడ కూడా ప్రత్?క పూజలు చేశారు. అక్కడి నుంచి నామినేషన్ వేసేందుకు వారణాసి కలెక్టరేట్‌కు వెళ్లారు. ప్రధాని మోదీ నామినేషన్‌లో మద్దతు తెలుపుతూ సంతకాలు చేసిన వారిలో సంజయ్ సోంకర్ ఉన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. "నాకు ఈ అవకాశం రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నా. నాలాంటి చిన్న కార్యకర్తకు ఈ అవకాశం కల్పించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు." అని అన్నారు.అట్టహాసంగా నామినేషన్ వేయనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతకు ముందు భారీ రోడ్‌షో చేయనున్నారు. సుమారు ఆరు కిలోమీటర్ల సాగిందీ యాత్ర.

# చివరి నిమిషం బిల్లులను ఆపండి

## సొంత ప్రయోజనాల కోసం బిల్లుల చెల్లింపులు

## గవర్నర్ నజీర్‌కు చంద్రబాబు లేఖ



అమరావతి,మే14: అపధర్మ వైసీపీ ప్రభుత్వం చివరి నిమిషంలో తన సొంత కాంట్రాక్టర్లకు నిబంధనలకు విరుద్ధంగా బిల్లులను విడుదల చేసేందుకు సిద్ధమైందని.. ఈ బిల్లులను తక్షణమే నిలిపి వేయాలని,ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఓ లేఖరాశారు.లేఖలోచంద్రబాబుబిల్లులవివరాలు తెలిపారు. లబ్దిదారులకు చెందాల్సిన నిధులను జగన్ సొంత కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారని లేఖలో చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసేందుకు సిద్ధమైంది. నిబంధనలకు విరుద్ధంగా ఈ బిల్లుల విడుదల జరగబోతోంది. కొద్దిరోజుల క్రితం ఎన్నికల కోడ్ ప్రకటనకు ముందు బినామీ కాంట్రాక్టర్లకు, పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేశారు. ఎన్నికల కోడ్‌కు నెలల ముందు డీబీటీ పథకాలకు ముఖ్యమంత్రి అధికారికంగా బటన్ నొక్కినా గడువులోపు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ఎన్నికల కోడ్‌కు ముందే బటన్ నొక్కిన పథకాలకు సంబంధించిన నిధులు ఎందుకు జమకాలేదో చెప్పాలని కూడా కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.అప్పులపైనే ఆధారపడి రోజువారీ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందన్న విషయం మీకు తెలిసిందే. ప్రభుత్వ నిర్వహణ కోసం భారత రిజర్వ్ బ్యాంకు, బ్యాంకుల నుంచి తరచూ ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లింది. పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు, పీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వంబకాయిలుపెట్టింది.ఆరోగ్య శ్రీకిచెల్లించాల్సిన బకాయిలు చెల్లించక పోవడంతో సేవలు నిలిపేస్తామని ఆస్పత్రి యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫైనాన్స్ కమిషన్ ద్వారా పంచాయతీ రాజ్‌కు చెందాల్సిన నిధులను సైతం ప్రభుత్వం దారి మళ్లించింది. రుణాలు కింద తెచ్చిన రూ.4 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.7000 కోట్లు ప్రభుత్వం సమీకరించింది. ఈ నిధులన్నీ ప్రభుత్వం ఉద్యోగులకు, పంచాయతీలకు, ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రులకు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు ప్రయత్నం చేస్తోంది. రాజకీయ స్వార్థం కోసం చేసే ఇలాంటి పనులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. ప్రభుత్వ కుటిల యత్నాలను వెంటనే అరికట్టేందుకు సీఎం జగన్ బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలనిగవర్నర్‌ను చంద్రబాబు కోరారు. లబ్దిదారులకు మేలు చేసే డీబీపీ పథకాలకు నిధులు చెల్లించేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించాలి. ఏపీ గవర్నర్‌కు రాసిన లేఖను కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక ముఖ్య కార్యదర్శికి కూడా చంద్రబాబు నాయుడు జత చేశారు.

# సంపాదకీయం

బుధవారం 15-05-2024

## హిందువుల సంఖ్య తగ్గుతోందా

భారత జనాభాలో హిందువుల శాతం క్రమంగా తగ్గుతోందా.. అంటే అవుననే అంటున్నారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి(ఈఏసీ?పీఎం) తెలిపింది. భారత్‌లో హిందువుల జనాభా తగ్గుతూ ఉండగా, మరోవైపు బౌద్ధ, సిక్కు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల జనాభా పెరుగుతూ పోయింది. ఇక పార్సీలు, జైనులు జనాభా కూడా తగ్గింది. సమీప మిత్ర దేశాల్లో మెజారిటీ మతస్తుల సంఖ్య పెరుగుతుండగా, భారత్‌లో మాత్రం ఆ జనాభా తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు. 1950లో మన దేశంలో హిందువులు దేశ జనాభాలో 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఇది 78.06 శాతానికి క్షీణించిందని వెల్లడించింది. అంటే హిందువుల వాటా జనాభాలో 7.82 శాతం తగ్గిందని పేర్కొంది. ఇదే సమయంలో భారత దేశ జనాభాలో ముస్లింల శాతం పెరిగింది. 1950 భారత జనాభాలో 9.84 శాతం ఉన్న ముస్లిం జనాభా.. 2015 నాటికి 14.09 శాతం పెరిగినట్లు పేర్కొంది. ముస్లిం జనాభాలో పెరుగుదల పరిశీలిస్తే 43.15 శాతంగా నమోదైనట్లు వివరించింది. ఇక 1950?2015 మధ్య క్రైస్తవులు, సిక్కుల వాటా స్వల్పంగా పెరిగిందని తెలిపింది. జైనులు, పార్శీల శాతం తగ్గిందని వెల్లడిచింది. సమాజంలో భిన్నత్వాన్ని పెంపొందించేందుకు వీలుగా ఉన్న అనుకూల వాతావరణాన్ని ఈ మార్పులు సూచిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇక జనాభా హెచ్చుతగ్గుల్లో మార్పులకు కొన్ని కారణాలను సలహా మండలి స్పష్టం చేసింది. విధానపరమైన చర్యలు, రాజకీయ నిర్ణయాలు, సామాజిక ప్రక్రియలు సమాజంలో జనాభా హెచ్చు తగ్గులకు కారణమవుతాయని తెలిపింది. శామికా రవి నేతృత్వంలోని ఈఏసీ?పీఎం ప్రపంచ వ్యాప్తంగా 167 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసి ఈమేరకు నివేదికను రూపొందించింది. ఆయా వర్గాల జనాభా నిర్దిష్టంగా ఎంత ఉందన్నది మాత్రం నివేదికలో పేర్కొనలేదు. తాజా నివేదిక ప్రకారం దక్షిణాసియాలోని బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, భూటాన్, ఆఫ్ఘనిస్థాన్ వంటి భారత పొరుగు దేశాల్లో మాత్రం ఆయా దేశాల్లోని మెజారిటీ మతస్థుల జనాభా శాతం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. మైనార్టీల వాటా గణనీయంగా తగ్గినట్లు పేర్కొంది. 1950?2015 మధ్య మాల్దీవులు మినహా అన్ని ముస్లిం మెజార్టీ దేశాల్లోనూ మెజార్టీ వర్గం ప్రజల వాటా పెరిగింది. మాల్దీవుల్లో మెజార్టీ వర్గంగా ఉన్న షఫీ సున్నీలవాట 1.47 శాతం తగ్గింది. బంగ్లాదేశ్‌లో మెజార్టీ మతస్తుల వాటా 18 శాతం పెరిగింది. భారత ఉపఖండంలో ఇదే అత్యధిక పెరుగుదల. మన దాయాది దేశం పాకిస్థాన్‌లో మెజార్టీ వర్గమైన హనాఫీ ముస్లింల వాటా 3.75 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. మొత్తంగా ఆదేశ జనాభాలో ముస్లింల వాటా పరంగా పెరుగుదల 10 శాతం నమోదైంది. ముస్లిమేతరులు మెజారిటీ వర్గాలుగా ఉన్న దేశాల్లో మయన్మార్, భారత్, నేపాల్‌లో మాత్రం మెజారిటీ మతస్థుల వాటా తగ్గిందని పేర్కొంది. ఇక అధిక ఆదాయం ఉన్న 35 దశాల్లో మెజార్టీ మతస్థుల వాటా సగటున 29 శాతం క్షీణించింది. ప్రపంచ సగటు(22శాతం)తో పోలిస్తే ఇది ఎక్కువ. 950 సంవత్సరంలో భారత్‌లో హిందువుల జనాభా 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఆ సంఖ్య 78.06 శాతానికి చేరుకున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. మరో వైపు గడిచిన 65 ఏళ్ల కాలంలో ముస్లిం జనాభా మాత్రం 9.84 శాతం నుంచి 14.09 శాతానికి పెరిగిందని స్టడీలో పేర్కొన్నారు. మయన్మార్‌లో హిందువుల జనాభా పది శాతం పడిపోయింది. నేపాల్‌లో కూడా హిందువుల సంఖ్య 3.6 శాతం తగ్గినట్లు తెలిపారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కేంద్రంపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి ఆర్థికవ్యవహారాల సలహా మండలి(ఈఏసీ?వీ ఎం) నివేదిక లోని గణాంకాలపై తేజస్వీ యాదవ్ సందేహం వ్యక్తంచేశారు. తాజాగా జనగణన చేపట్టకుండానే దేశంలో హిందూ, ముస్లింల జనాభాపై కేంద్రం ఎలా ఒక అంచనాకు వస్తుందని ప్రశ్నించారు. దేశంలో ముస్లిం ల జనాభా పెరిగిందని, హిందువుల జనాభా తగ్గిందంటూ విడుదల చేసిన ఈఏసీ?పీఎం రిపోర్ట్‌పై ఆయన స్పందించారు. " అసలైన సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే హిందూ, ముస్లింల మధ్య మోడీ సర్కార్ చిచ్చుపెడుతోంది. జనాభా లెక్కలు లేకుండానే ఎలా ఈ కొత్త లెక్కలతో వచ్చారు.? 2021లో కూడా జనగణన ఎందుకు సాధ్యంకాలేదు. అప్పుడు, ఇప్పుడు మీరే అధికారంలోఉన్నారు కదా. హిందూ, ముస్లింలను వేర్వేరుగా పక్షపాత ధోరణితో చూసే విధానాన్ని మానుకోండి. సమస్యల గురించే మాట్లాడండి' అని తేజస్వీ హితవు పలికారు.

## తెలుగు రాష్ట్రాల్లో కూల్ వెదర్


హైదరాబాద్, మే 14నిన్న తూర్పు మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, మరాత్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగిన ద్రోణి / గాలి విచ్చిన్నతి ఈ రోజు బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుండి వీస్తు?న్నాయి. ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు కొన్ని చోట్ల కురిసే అవకాశం వుంది. ఈరోజు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 - 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు, భారీ వర్షాలు, వడగళ్ళతో కూడిన వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. రేపు కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 - 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. ఎల్లుండి రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 - 40 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. మే 10న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు (గాలి వేగం గంటకు 40 నుంచి 50 కి.మీ.) కూడిన వర్షాలు తెలంగాణలో ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల ఈదురు గాలులు దక్షిణ - తూర్పు దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 4 - 6 కిలో మీటర్ల నుంచి వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23.5 డిగ్రీలుగా నమోదైంది. 62 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. దక్షిణ అంతర్గత కర్ణాటక, పొరుగు ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఇప్పుడు సగటు సముద్రమట్టానికి 1.5 కిలో మీటర్ల వరకూ విస్తరించి ఉంది. ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి వాయువ్య మధ్యప్రదేశ్ వరకూ మధ్య మహారాష్ట్ర మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించింది. నైరుతి రుతుపవనాలు మే 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. భారీ వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. భారీ వర్షం ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది.

## పతంజలి కేసులో నిర్ణయాన్ని రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు




పతంజలి కంపెనీకి సంబంధించిన తప్పుడు ప్రకటన కేసులో సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది. అఫిడవిట్ దాఖలు చేసేందుకు సైతం సమయం ఇచ్చింది. అఫిడవిట్‌లో తప్పుదోవ పట్టించే ప్రకటనలను వెనక్కి తీసుకోవడానికి పతంజలి ఎలాంటి చర్యలు తీసుకున్నది.. ఉత్పత్తుల స్టాక్స్ గురించి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇండియన్ మెడికల్ అసోసియేసన్ (ఎఓం) దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్సానుద్దీన్ అమానుల్లా ధర్మాసనం విచారణ జరుపుతున్నది. కోవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఐఎంఏ ఆరోపించింది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది. జనవరి 3, 2024న జరిగిన విచారణలో పతంజలిపై ధిక్కార చర్య తీసుకున్నందుకు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాఫనలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. గత నెల 23న జరిగిన విచారణ సందర్భంగా ఐఎంఐకి సైతం సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. ఈ విషయం కేవలం ఒక సంస్థకు (పతంజలి) పరిమితం కాదని కోర్టు పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల ద్వారా ఉత్పత్తులను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న మిగతా సంస్థలపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. అల్లోపతి వైద్యులు తమ ప్రిస్క్రిప్షన్‌లో నిర్దిష్ట బ్రాండ్‌ల ఖరీదైన మందులను ఎందుకు సూచిస్తారని.. ఐఎంఏను ప్రశ్నించింది. తెలిసి ఖరీదైన మందులను రాసే వైద్యుల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలనే నిబంధన ఉందా? అంటూ జాతీయ వైద్య కమిషన్‌ను ప్రశ్నించింది సుప్రీంకోర్టు. మీరు ఒకరిని వేలెత్తి చూపిస్తే.. మరో నాలుగు వేళ్లు మీ వైపు చూస్తాయని కోర్టు పేర్కొంది. అయితే, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు దురదృష్టకరమని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌వీ అశోకన్ పేర్కొనగా.. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన కోర్టు.. నోటీసులు పంపుతూ సమాధానం ఇవ్వాలని ఆదేశించింది.

## పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తాం : ఎంపీ నామా



హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి సోపానాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతోరాష్ట్రంలో రాజయకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయని పేర్కొన్నారు. బస్సుయాత్రతో బీఆర్ఎస్‌కు తెలంగాణ అంతటా సానుకూల వాతావరణం ఏర్పడిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోబీఆర్ఎస్‌కు మంచి సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేశారని, తన గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

## వైరల్ అవుతున్న నాగబాబు ట్వీట్



హైదరాబాద్ , మే 14ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, అలాగే రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు ఎన్నికలు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వైసీపీ పార్టీ తామే మరోసారి పగ్గాలు చేపడతామని ధీమాగా ఉంది. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు చెందిన కూటమి తాము అధికారంలో రావడం ఖాయమని, ఏపీ ప్రజలు మార్పు కోరుకున్నారని, అందుకు అనుగుణంగా తమకు ఓటు వేశారని బలంగా చెబుతున్నారు. ఎవరు అధికారంలోకి వస్తారు? అనేది పక్కన పెడితే... జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు, ఆ పార్టీలో క్రియాశీలక సభ్యులు కొణిదెల నాగబాబు చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో కాక రేపుతోంది."మాతో ఉంటూ ప్రత్యర్థులకు పని చేసేవాడు మా వాడు అయినా పరాయివాడే. మాతో నిలబడే వాడు పరాయివాడు అయినా మావాడే...!" అని సోమవారం రాత్రి నాగబాబు ట్వీట్ చేశారు. అంతకు మించి ఆయన ఏమీ పేర్కొనలేదు. పైగా, ఏపీలో పోలింగ్ అంతా ముగిశాక రాత్రి పది గంటల సమయంలో ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఆయన ఎవరిని ఉద్దేశిస్తూ ట్వీట్ చేశారనేది హాట్ టాపిక్ అయ్యింది. నాగబాబు ట్వీట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను టార్గెట్ చేస్తూ చేసినది అని పలువురు నెటిజనులు అభిప్రాయపడుతున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వర్సెస్ వైసీపీ మధ్య ఏపీ ఎన్నికలు జరిగాయి. అయితే, వైసీపీకి జనసేనకు మధ్య ప్రచార పోరు ఉప్పు నిప్పు అన్నట్టు సాగింది. వైసీపీని అధికారం నుంచి దించడమే లక్ష్యంగా పవన్ కల్యాణ్ ప్రచారం చేశారు. ఆయనకు సినిమా పరిశ్రమ ప్రముఖుల నుంచి మద్దతు లభించింది. అల్లు అర్జున్ కూడా ట్వీట్ చేశారు. కాని ప్రచారం ముగింపు రోజు వైసీపీ నంద్యాల అభ్యర్థి శిల్ప రవి ఇంటికి వెళ్లారు. దీన్ని జనసేన శ్రేణులు జీర్ణించుకోలేకపోయాయి. వైసీపీతో పవన్ పోరాడుతుంటే ఆ పార్టీ అభ్యర్థి ఇంటికి బన్నీ వెళ్లడం ఏమిటని మెగా ఫ్యాన్స్, రాజకీయ కార్యకర్తలు ప్రశ్నించారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన బన్నీ ముందు ఈ ప్రశ్న ఉంచగా... పార్టీలతో తనకు సంబంధం లేదని, తనవాళ్లు ఏ పార్టీలో ఉన్నా సరే మద్దతు ఇస్తానని ఆయన వివరణ ఇచ్చారు. అది మెగా వర్గాలకు సంతృప్తికరంగా లేదని సమాచారం. ఆ అభిమానుల ఆకాంక్షలకు అనుగుణంగా నాగబాబు ట్వీట్ చేశారనే అభిప్రాయం పలువురిలో వ్యక్తం అవుతోంది. వైసీపీ అభ్యర్థి ఇంటికి వెళ్లిన అల్లు అర్జున్ తమ కుటుంబ సభ్యుడు అయినా సరే తమకు పరాయివాడి కింద లెక్క అన్నట్టు ఆయన ట్వీట్ చేశారని, ఆ పోస్టులో నిగూఢ అర్థం అదేనని అనలిస్టులు సైతం ఆఫ్ ది రికార్డ్ కామెంట్ చేస్తున్నారు. అది పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ నేత వర్మను ఉద్దేశించి చేసిన ట్వీట్ అని కొందరు చెబుతున్నారు. నాగబాబు ట్వీట్ వెనుక ఏ ఉద్దేశం ఉందనేది ఆయనకు మాత్రమే ఎరుక.

## స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

**-స్ట్రాంగ్ రూమ్స్ వద్ద అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

మంథనిఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉంది అని, ఈవిఎం ల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడు అంచెల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ (ఐజీ) అన్నారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెద్దపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గల ఈవిఎం ల భద్రత కోసం రామగిరి మండలం పన్నూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ మరియు మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గంల ఈవిఎం ల భద్రత కోసం ఐజా ఇంజనీరింగ్ కళాశాల, ముల్కల, మంచిర్యాల స్ట్రాంగ్ రూమ్స్ ను సందర్శించి భద్రత ఏర్పాట్లు లను పోలీస్ అధికారులతో కలిసి సీపీ పరిశీలించి అధికారులకు సూచనలు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. ఎలాంటి ప్రమాదానికి, అగ్నిప్రమాదానికి అవకాశం లేకుండా అగ్నిమాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచామన్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటుంది, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. ఈ స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసీపీ పర్యవేక్షణ లో ఒక సీఐలు, ఇద్దరు ఎస్ఐలతో పాటు ఇతర సిబ్బందితో 247 విధులు నిర్వహిస్తారన్నారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, టాస్క్ ఫోర్స్ మల్లారెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్, మంచిర్యాల మహిళ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య, ఎస్ఐ లు ఉన్నారు.

## ఎంపీ అభ్యర్థి డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కలిసిన వేం నరేందర్ రెడ్డి

వరంగల్,హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాల సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కలిశారు. లోక్ సభ ఎన్నికలలో మంచి మెజారిటీతో విజయం సాధించబోతున్న వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు స్వీట్స్ తినిపించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

### బద్వేల్ అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకు బయనపల్లె యూత్ ముందస్తు అభినందనలు

బద్వేలుబద్వేలు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్యకు బయనపల్లె పంచాయతీ యూత్ ముందస్తు అభినందనలు తెలిపింది మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోఆపంచాయతీమాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కలిసి రోశయ్యకు అభినందనలు తెలిపారుకూటమి అభ్యర్థి రోశయ్య విజయంకోసంవీరంతాగత కొంత కాలంగా ఎంతో కష్టపడ్డారు సోమవారం జరిగిన పోలింగ్లో ఓటర్లను సమీకరించడంలో వీరంతా కీలక పాత్రపోషించారుదొంగఓట్లు పడకుండా కట్టడి చేశారు గతంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య పంచాయతీలో రెండు మూడు సార్లు ఎన్నికల ప్రచారం చేశారు అప్పుడు కూడా వీరంతా ముందు ఉండి నడిపించారు బొజ్జ రోశయ్య ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తారని మీరు ఎంతో నమ్మకం పెట్టుకున్నారుఇదేవిషయాన్ని వీరంతా వారికి చెప్పడం జరిగింది విజయం తప్పదని ఈ విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో ఓటర్లంతా కమలం గుర్తుపై ఓట్లు వేసినట్లు వారు ఆయనకు తెలిపారు బొజ్జ రోశయ్యకు అభినందనలు తెలిపిన వారిలో పిల్లి భాస్కర్ బాబు భాస్కర్ రెడ్డి సురేష్ నాగ సుబ్బారెడ్డి వెంకట సుబ్బారెడ్డి బత్తల రవి రామచంద్ర మనీ రాజేష్ సుమంత్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు

### కాయ్... రాజా కాయ్...

విజయవాడ, మే 14 : ఒక వైపు ఐపీఎల్ బెట్టింగ్ హీట్ కొనసాగుతుండగానే పందెం రాయుళ్లు ఎన్నికలపై కన్నేశారు. లోక్ సభ ఎన్నికలపైనా జోరుగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్టు సమాచారం అందుతున్నది. గతంలో కంటే ఈ సారి రాష్ట్రంలో రాజకీయాలు అనూహ్యంగా మారిపోయాయి. రాజకీయ నాయకులు పార్టీలు మారి వేరే చోట్ల నుంచి పోటీ చేస్తున్నారు. కొన్ని చోట్ల మూడు పార్టీలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోటీ ఉంటే.. మరికొన్ని చోట్ల రెండు పార్టీల మధ్యే టఫ్ ఫైట్ కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ రాయుళ్లు తమ చేతివాటం చూపిస్తున్నారు. లక్షల్లో బెట్టింగ్‌లు పెడుతున్నారు. అభ్యర్థుల పై, వారి సాధించే మెజార్టీలపై, మొత్తంపోలింగ్‌లో సదరు అభ్యర్థికి నమోదయ్యేఓటింగ్ శాతంపై, పార్టీల వారీగానూ బెట్టింగ్‌లు వేస్తున్నారు. మొత్తంగాఈఎన్నికలపై బెట్టింగ్‌లలో కోట్ల రూపాయలు చేతులు మారుతున్నట్టు అంచనా వేస్తున్నారు.తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలవడానికి శాయశక్తుల ప్రయత్నించాయి. అసెంబ్లీ ఎన్నికల గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ అదే దూకుడును ప్రదర్శించగా బీజేపీ తమ గ్రాఫ్ మరింత పెంచుకునే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్ చావో రేవో అన్నట్టుగా ప్రచారం చేసింది. దీంతో పలుచోట్ల టఫ్ ఫైట్ ఉన్నది. ఎన్నికల ప్రచారం మొదలు.. సర్వేలు, రాజకీయ వర్గాల నుంచి సూచనలు, పరిచయం ఉన్న అభ్యర్థుల నుంచి సమాచారం సేకరించి అంచనాలు వేసుకుని బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఐపీఎల్ వచ్చాక బెట్టింగ్‌లు పట్టణం నుంచి గ్రామీణ స్థాయికీ పాకింది. ఈ ఎన్నికలపై బెట్టింగ్ కూడా పట్టణాల నుంచి గ్రామాలకూ చేరినట్టు తెలుస్తున్నదిఈ సారి చాలా చోట్ల కాంగ్రెస్, బీజేపీల మధ్యే హోరాహోరీగా పోటీ ఉన్నది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీ తన బేస్ పెంచుకుంటున్నది. మరోవైపు కాంగ్రెస్ దూకుడుగా వ్యవహరించింది. వీటితోపాటు.. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మెదక్ వంటి స్థానాల్లో గెలుపోటములను అంత సులువుగా అంచనా వేసే పరిస్థితులు లేవు.

# జనం మూడ్ ఎలా ఉంది

కాకినాడ, మే 14,గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. గత ఎన్నికల్లో తమ నియోజవకర్గంలో పోటీచేసే అభ్యర్థిని చూసి ఓటు వేసే వారు. అంతేకాదు.. స్థానికంగా ఉన్న సమస్యలు.. సామాజికవర్గం ఇలా అన్ని కోణాల్లో ఆలోచించి ఓటు వేసేవారు. ఎప్పుడూ ఏపీలో ఆ రకమైన పోలింగ్ సరళి ఉంటుంది. కానీ ఈసారి మాత్రం దానికి భిన్నంగా కనపడుతుంది. జిల్లాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి ఏపీలో ఎన్నికలు ఇప్పుడు విభిన్నంగా జరిగాయనే చెప్పాలి. ఎవరిని అడిగినా ఎమ్మెల్యే అభ్యర్థి పేరు చెప్పడం లేదు. జగన్ లేదా చంద్రబాబు అంటున్నారు తప్పించి తాము ఓటు వేసిన అభ్యర్థి పేరు చెప్పలేని పరిస్థితి నెలకొంది.గతంలో ఎన్నడూ ఈ పరిస్థితి ఉండేది కాదు. లోకల్ నాయకుడిని చూసి ఓటేసేవారు. కానీ ఈరోజు దానికి భిన్నంగా పోలింగ్ జరిగిందనే చెప్పాలి. ఎవరిని అడిగినా పార్టీ గుర్తు పేరు చెబుతున్నారు తప్పించి ఎవరూ ఫలానా అభ్యర్థికి ఓటు వేశామని చెప్పలేకపోతున్నారు. అంటే ఈసారి రూరల్ గాని.. అర్బన్ గాని కేవలం గుర్తుల ఆధారంగానే ఓటర్లు తమ ఓటును నొక్కేసి వచ్చారనుకోవాలి. తమ నియోజకవర్గం అభివృద్ధి అనే దానిని పక్కన పెట్టి తమకు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ప్రయోజనం అన్న కోణంలో ఆలోచించి మాత్రమే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పాలి. అంటే అటు జగన్ అన్నా కావాలి అనుకోవాలి. లేదంటే చంద్రబాబు రావాలి అనుకున్నారు తప్పించి మరో ఆలోచన ఈసారి ఓటర్లు చేయలేదన్నది గ్రౌండ్ లెవెల్ రిపోర్టు ప్రకారం అర్థమవుతుంది. అయితే ఏపీలో కొత్తగా ఇద్దరినీ ప్రత్యేకంగా చూసేదేమీ లేదు. గతంలో చంద్రబాబు పాలనను ఐదేళ్ల పాటు చూశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అయితే చంద్రబాబు పాలనను పథ్నాలుగేళ్ల పాటు చూశారు. దీంతో చంద్రబాబు పాలన జనాలకు కొత్తేమీ కాదు. అలాగే జగన్ పాలనను ఐదేళ్ల నుంచి చూశారు. ఈ ఇద్దరిలో తమకు ఎవరి వల్ల ఉపయోగం ఉంటుందా? అన్న కోణంలోనే ఓటర్లు ఆలోచించి బటన్ నొక్కారు తప్పించి మరేరకమైన ఆలోచన చేయలేదు. నగదు పంపిణీ పెద్దయెత్తున జరిగినప్పటికీ తాము అనుకున్న వారికి మాత్రమే ఓటు వేశారు. రూరల్ లో గాని, అర్బన్ లో గాని తమకు వ్యక్తిగతంగా ప్రయోజనం చేకూరుస్తారు అని భావించిన వారికే ఓటర్లు మద్దతుగా నిలిచారని మాత్రం చెప్పుకోవాలి. అది ఎవరంటే చెప్పలేని పరిస్థి?తి. ఏ పార్టీకి సానుకూల వాతావరణం కనిపించడం లేదు. అలాగని వ్యతిరేకత లేదు. మొత్తం మీద ఏపీలో పోలింగ్ అయితే గుంభనంగా జరిగిందనే చెప్పాలి. ఎవరు అధికారంలోకి వస్తారన్నది తెలియాలంటే మాత్రం జూన్ 4వ తేదీ వరకూ వెయిట్ చేయాల్సిందే.పల్లెల్లో పోటు...ఆంధ్రప్రదేశ్ లో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది. పల్నాడు, రాయలసీమలోని కొన్ని జిల్లాలను మినహాయించి రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగానే జరిగిందనే చెప్పాలి. ప్రధానంగా మహిళలు, వృద్ధులు కూడా పెద్దయెత్తున పోలింగ్ కేంద్రాలకు తరలి రావడం ఈసారి ప్రత్యేకత. ఇళ్లలో ఉండకుండా తాము ఓటు వేయాలన్న తపన వారిలో కనిపిస్తుంది. ఎక్కువ మంది ఓటర్లు రోజు వారీ కూలీల నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేసుకునే వారు వరకూ పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యులవ్వడానికి పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. ఇప్పటికే రైళ్లు, బస్సులు, సొంత వాహనాల్లో సొంత గ్రామాలకు చేరుకున్న ఓటర్లు తిరుగు ప్రయాణం ఈరోజు అయ్యేందుకు ఉదయాన్నే ఓట్లు వేశారు. రేపటి నుంచి మళ్లీ విధులకు హాజరు కావాల్సి ఉండటంతో వాళ్లంతా ముందుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు ఇక గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఓటర్లు క్యూ కట్టారనే చెప్పాలి. ఎందుకంటే గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్క ఓటును ఈవీఎంలో నిక్షిప్తమయ్యేలా ఈసారి గ్రామీణ ఓటరు కసితో కనిపించాడని చెప్పాలి. గ్రామాల్లోని అనేక ప్రాంతాల్లో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలన్నీ ఓటర్లతో నిండిపోయి ఉన్నాయి. ఒక్కసారిగా ఓటర్లు పోలింగ్ కేంద్రానికి తరలి రావడంతో పోలింగ్ ప్రక్రియలో ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. వాళ్ల ఓటరు ఐడీని పరిశీలించడంతో పాటు వారి పేరు ఓటర్ల జాబితాలో ఉందో? లేదో? సరిచూసుకోవడం వంటివి చేయడం కారణాలతో పాటు ఏజెంట్ల నుంచి అంగీకారం తీసుకున్న తర్వాతనే ఓటు వేయడానికి అనుమతిస్తున్నారు. దీంతో పోలింగ్ జరగడానికి కొంత ఆలస్యమయింది. గ్రామాల్లో మాత్రం పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూ కట్టారనే చెప్పాలి.అర్బన్ ప్రాంతాల్లో ఓటర్లు పెద్దగా ఓట్లు వేసేందుకు ముందుకు ఈసారి కూడా రాలేదు. విశాఖ నగరంలోని నాలుగు నియోజకవర్గాల్లో యాభై శాతానికి మించి పోలింగ్ నమోదు కాలేదు. అర్బన్ లో ఎప్పుడూ ఓట్లు వేయడానికి ముందుకు రారు. అయితే ఈరోజు ఉదయాన్నే అర్బన్ ఏరియాల్లోని స్లమ్ ప్రాంతాల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. అయితే అర్బన్ ప్రాంతంలో కూడా రికార్డు స్థాయిలో ఈసారి పోలింగ్ నమోదవుతుందని అందరూ అంచనా వేశారు. కానీ అక్కడ క్యూ లైన్ లు చూసి అర్బన్ ప్రాంతాల్లో అనేక చోట్ల ఓటు వేయకుండా చాలా మంది వెనుదిరిగి వెళ్లిపోయారు. దీంతో పోలింగ్ శాతం విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రాంతాల్లో తక్కువగా పోలింగ్ నమోదయింది. పట్టణ ప్రాంతాల్లో ఎండ వేడిమి తాళలేక, క్యూ లైన్ లో ఎక్కువ సేపు వేచి ఉండలేక ఓటర్లు వెనుదిరిగి వెళ్లారని చెబుతున్నారు

## పెరిగిన ఓటు ఎవరికి చేటు

విజయవాడ, మే 14 ఏపీలో ఓటు చైతన్యం పెరిగింది. ఓటు వేసేందుకు ఓటర్లు ఎగబడుతున్నారు. ఉదయం పోలింగ్ ప్రారంభ సమయానికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు ప్రజలు. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. తొలి రెండు గంటల్లోనే 10 శాతం ఓటింగ్ పూర్తయింది. 2019 ఎన్నికల కంటే పోలింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల సంఘం అంచనా వేస్తోంది. అయితే పోలింగ్ పెరిగిన క్రమంలో ఎవరికి కలిసి వస్తుందన్న ఉత్కంఠ అందరిలోనూ ఉంది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటింగ్ ప్రారంభ సమయంలోనే చెదురు మదురు ఘటనలు చోటు చేసుకోవడం విశేషం.2019 ఎన్నికల్లో దాదాపు 80 శాతం పోలింగ్ నమోదయింది. ఈసారి అంతకంటే ఎక్కువ జరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. ఇక సీఎం జగన్ దంపతులు పులివెందులలో ఓటు వేశారు. చంద్రబాబు దంపతులు మంగళగిరి నియోజకవర్గంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అటు పవన్ దంపతులు సైతం మంగళగిరి పరిధిలోనే ఓటు వేయడం విశేషం.అయితే రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఓటర్లుగా నమోదైన 10 లక్షల మంది యువత తొలిసారిగా ఓటు వేస్తున్నారు. ఓటు వేయడానికి యువత ఉత్సాహంగా ముందుకు వస్తోంది. ఇది ఎవరికి నష్టం జరుగుతుందో తెలియాలి. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేదన్న ఆరోపణ ఉంది. పరిశ్రమల ఏర్పాటు చేయలేదన్న విమర్శ ఉంది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరగలేదన్న ఆరోపణల క్రమంలో యువత ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో వైసిపి శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు మహిళలు సైతం పెద్ద ఎత్తున ఓటు వేస్తుండడంతో తమకు కలిసి వస్తుందని వైసిపి అంచనా వేస్తోంది. కాగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలో ఓటు వేసేందుకు వచ్చిన ఓ వృద్ధురాలు మృతి చెందింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ఏర్పాట్లలో యంత్రాంగం విఫలం అయిందన్న ఆరోపణలు ఉన్నాయి.ఉదయం 10 గంటల సమయానికి అనంతపురం జిల్లాలో 9.18%, ఏలూరులో 10%, పిఠాపురంలో 10%, కృష్ణాజిల్లాలో 10.8%, కడపలో 12%, సత్య సాయి జిల్లాలో 6.92%, తిరుపతిలో 8.11% ఓటింగ్ నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయితే అర్బన్ ప్రాంతాల్లో యువత, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం విశేషం.

## చిత్తూరు జిల్లాల్లో తమిళులు ఎటూ

తిరుపతి, మే 14 ఏపీ రాజకీయాల్లో ఇప్పుడు తమిళ ఓటర్లు కీలకంగా మారారు. సరిహద్దు నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించే స్థాయిలో వారు ఉన్నారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో తమిళ ఓటర్ల ప్రభావం అధికం. ఓ రెండు నియోజకవర్గాల్లో అయితే వారే డిసైడింగ్ ఫ్యాక్టర్ గా ఉన్నారు. మంచి దూకుడు మీద ఉండే మంత్రి రోజా నగిరి లో గెలవాలంటే వారి మద్దతు తప్పనిసరిగా అవసరం. గత రెండు ఎన్నికల్లో ఆమె గెలిచేందుకు తమిళ ఓటర్లు దోహదపడ్డారు. ఆమె భర్త సెల్వమణి తమిళ దర్శకుడు కావడంతో రోజాకు కలిసి వచ్చింది. అయితే ఈసారి తమిళ ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపారు అన్నది కచ్చితంగా చెప్పలేకపోతున్నారు.చిత్తూరు జిల్లా తమిళనాడు సరిహద్దులో ఉంది. ఈ జిల్లాకు చెందిన లక్షలాదిమంది వివిధ కారణాలతో చెన్నై తో పాటు వేలూరు, కోయంబత్తూరు, అంబురు, సేలం క్రిష్ణగిరి హోసూర్ తో పాటు తమిళనాడులోని వివిధ జిల్లాల్లో నివాసం ఉంటున్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన లక్షలాదిమంది తమిళనాడులో వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తుంటారు. వీరి ఓట్లు మాత్రం చిత్తూరు జిల్లాలోనే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళ ఓటర్ల ప్రభావం ఈ ఎన్నికల్లో ఉంది. ప్రధానంగా చిత్తూరు, కుప్పం, పలమనేరు, నగిరి, జీడి నెల్లూరు, సత్యవేడు, తిరుపతి నియోజకవర్గాల్లో చాలామంది తమిళం మాట్లాడుతుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ తరువాత లక్షలాదిమంది తమిళులు ఏపీలో స్థిరపడిపోయారు.ఏపీలో ఉన్న తమిళ మూలాలు మాత్రం ఎక్కువ మంది మరిచిపోలేదు. అయితే చిత్తూరు జిల్లాలో కీలక నేతలు గెలవాలంటే వీరి మద్దతు అవసరం. మంత్రి రోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరి లో 55,000 మంది తమిళ ఓటర్లు ఉన్నారు. గతంలో రెండు సార్లు రోజా తమిళ ఓటర్ల పుణ్యమా అంటూ ఎమ్మెల్యేగా గెలిచారు. అందుకే ఈసారి ఎన్నికల్లో గెలిచేందుకు తమిళ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నించారు రోజా. ఈ క్రమంలో తమిళమే మాట్లాడారు. అయితే చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో సైతం 20 వేల మంది తమిళ ఓటర్లు ఉన్నారు. జీడి నెల్లూరులో అయితే 55,000 మంది తమిళ్ ఓటర్లు కీలకంగా మారారు. సత్యవేడులో అయితే ఏకంగా 65 వేల మంది తమిళ ఓటర్లు ఉండడం విశేషం. అందుకే ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు సైతం తమిళంలోనే మాట్లాడి ఓటర్లను అభ్యర్థించారు. ఈసారి చిత్తూరు జిల్లాలో తమిళ ఓటర్లే డిసైడింగ్ ఫ్యాక్టర్ గా మారడం విశేషం.

## ఏబీవీకి షాక్...

విజయవాడ, మే 14 : ఏపీ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు మరో షాక్ తగిలింది. నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో కేసు నమోదు చేసి విచారించేందుకు కేంద్రహోంశాఖ ఏపీ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది.ఏబీ వెంకటేశ్వరరావు పదవిలో ఉన్నపుడు నిఘా పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవినీతికి పాల్పడినట్లు ఏపీ ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఐపీఎస్ కావటంతో విచారించేందుకు కేంద్రహోంశాఖ అనుమతి తప్పనిసరి. ఈ నేపథ్యంలో?. ఏపీ ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు ఈ కేసుకు సంబంధించిన పలు వివరాలను సమర్పించింది.ఈ వివరాలను పరిశీలించిన కేంద్ర హోంశాఖ?ఏబీ వెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు తాజాగా వెలుగు చూశాయి. మే 2వ తేదీన ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేంద్రంహోంశాఖ అనుమతి నేపథ్యంలో? త్వరలోనే అవినీతి కేసులో ఏబీవీ ప్రాసిక్యూషన్ ప్రారంభం కానుందితెలుగుదేశం హయాంలో ఏబీవీ ఇంటెలిజెన్స్ చీఫ్ గా పని చేశారు. ఈ సమయంలో సెక్యూరిటీ పరికరాల కొనుగోళ్లులో ఆయన అవినీతికి పాల్పడినట్లు కేసు నమోదైంది. కేంద్ర హోంశాఖ నుంచి అనుమతి రావడంతో ఏబీవీ విచారణకు లైన్ క్లియర్ అయినట్లు అయింది. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ ను ఎత్తివేయాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ ఏపీ ప్రభుత్వాన్ని ఇటీవలే ఆదేశించింది. తనను రెండోసారి సస్పెండ్ చేయడాన్ని ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌లో సవాల్ చేశారువెంకటేశ్వరరావును రెండోసారి సస్పెండ్ చేయండం న్యాయ విరుద్ధమని క్యాట్ అభిప్రాయపడింది. ఆయనను వెంటనే సర్వీస్ లోకి తీసుకుని రావాల్సిన ఎరియర్స్ మొత్తం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏబీవీ సస్పెన్షన్ చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా రెండోసారి సస్పెండ్ చేయడం ఉద్యోగిని వేధించడమేనని క్యాట్ అభిప్రాయపడింది.టీడీపీ ప్రభుత్వంలో రక్షణ పరికరాల కొనుగోలులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు వైసీపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. దీంతో ఆయన క్యాట్ ను ఆశ్రయించగా క్యాట్ సస్పెన్షన్ ను సమర్థించింది. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఏబీవీ సస్పెన్షన్ ను కొట్టివేసింది. ఈ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ కాలం సస్పెన్షన్ లో ఉంచవద్దని ఆదేశిస్తూ... ఏబీవీని విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును విధుల్లోకి తీసుకుంది.అయితే కొంతకాలానికి తిరిగి అదే కారణం చెబుతూ సస్పెండ్ చేసింది. దీంతో ఆయన మళ్లీ క్యాట్ ను ఆశ్రయించారు. దీనిపై సుదీర్ఘ విచారణ అనంతరం క్యాట్ .. ఇటీవలే తుది తీర్పును ప్రకటించింది.అడిషనల్ డీజీపీ ర్యాంకులో ఇంటిలిజెన్స్ విభాగపు అధిపతిగా సెక్యూరిటీ ఎక్విప్‌మెంట్ కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును గతంలో సర్వీస్ నుంచి సస్పెండ్ చేసింది. కేంద్ర హోం శాఖ కూడా దీనిని ధ్రువీకరించింది. ఏబీ వెంకటేశ్వరరావును శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది.ప్రాసిక్యూషన్ కు కేంద్ర హోంశాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో?. ఏపీ ప్రభుత్వం మరోసారి క్యాట్ లో పిటిషన్ వేసే అవకాశం ఉంది. ఇటీవలే ఇచ్చిన తీర్పుపై సమీక్ష కోరే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

## పట్టణాల్లో టీడీపీ... గ్రామాల్లా వైసీపీ



ఏలూరు, మే 14 ఏపీలో పోలింగ్ చురుగ్గా సాగుతోంది. మధ్యాహ్నం రెండు గంటల సమయానికి 50 శాతానికి దాటింది. ఇంకా మూడు గంటల వ్యవధి మాత్రమే ఉంది. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కు సమయం ఉంది. అయితే ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్ల రాక ప్రారంభమైంది. ఎక్కడికక్కడే ఓటర్లు క్యూలో నిలుచొని వేచి ఉండడం కనిపించింది.అయితేగ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున పొట్టేత్తడం విశేషం. అటు పట్టణ ప్రాంతాల్లో యువత, మహిళలు క్యూ లైన్లలో బారులు తీరారు.అయితే ఉదయం 11 గంటల సమయానికి కేవలం ఓటింగ్ 10 శాతం మాత్రమే ఉంది. మండే ఎండలు ఒక వైపు, నెమ్మదిగా పోలింగ్ జరగడం మరోవైపు ఓటింగ్ శాతం పై పడింది. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటర్లు బారులు తీరడం మాత్రం విశేషం. అయితే గ్రామీణ ప్రాంతాల్లో వైసిపి, అర్బన్ ప్రాంతాల్లో టిడిపి హవా కనిపించింది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు అధికంగా ఉంటారు. వీరికి గత ఐదు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అందడంతో.. తప్పకుండా వైసీపీని ఆదరిస్తారని ఆ పార్టీ నేతలు విశ్వసిస్తున్నారు. అర్బన్ ప్రాంతాల్లో మాత్రం టిడిపి కూటమిదే స్పష్టమైన ఆధిక్యం అని ఆ పార్టీ నేతలు నమ్ముతున్నారు.అయితే సాధారణంగా ప్రతి నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో ఓటర్లు అధికంగా ఉంటారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు మండల కేంద్రాలు, మరి ఐదు వరకు మేజర్ పంచాయతీలు, ఆపై ఒకటి రెండు మున్సిపాలిటీలు తప్పనిసరిగా ఉంటాయి. అక్కడ మాత్రం టిడిపి కూటమికి ఓట్లు అధికంగా పడే అవకాశం ఉంది. విద్యాధికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులుఎక్కువగా ఉన్న తరుణంలో.. వారంతా టిడిపి వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది.దీనికి తోడు నిత్యవసరాల ధరలు, పన్నులు,చార్జీల పెంపు వంటి అంశాలుప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే వైసీపీ సర్కార్ మహిళల పేరిట పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేయడం, ఇప్పుడు ఎన్నికల్లో వారే ఉత్సాహంగా ఓటు వేయడానికి ముందుకు రావడం చూస్తుంటే వైసీపీకి కలిసి వచ్చే అంశంగా కనిపిస్తోంది. మరి ఓటర్లు ఏ విధంగా తీర్పు ఇచ్చారో చూడాలి.

## కాంగ్రెస్ సర్కార్ లెక్క ఇది


న్యూఢిల్లీ, మే 14 (న్యూస్ పల్స్)లోక్సభ ఎన్నికల పర్వంలో నాలుగో విడత పోలింగ్ కూడా పూర్తయింది.. ఇప్పటికే మూడు విడతల్లో జరిగినా పోలింగ్ 70 శాతం దాటలేదు. ఈ క్రమంలో 4వ విడతలో 70 శాతం దాటించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఇప్పటికే ఒక అంచనాకు వస్తున్నాయి. ప్రధానంగా ఎన్డీఏ కూటమి తమదే అధికారం అని అంచనా వేస్తోంది. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా గెలుపుపై ధీమాతో ఉంది. ఏ రాష్ట్రం నుంచి ఎన్ని సీట్లు వస్తాయని లెక్కలు వేస్తోంది. ఇప్పటికే జరిగిన మూడు విడతల పోలింగ్తో తమకు 200 సీట్లు ఖాయమయ్యాయని బీజేపీ చెబుతోంది. ఇక కాంగ్రెస్ కూడా వందకుపైగా వస్తాయని అంచనా వేస్తోంది.కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి పదేళ్లు అధికారంలో ఉన్నందున సహజంగానే ఆ ప్రభుత్వంపై వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక అదే సమయంలో ఎన్డీఏ కూటమిలో అధిపత్యం కూటమిలోని కొన్ని పార్టీలకు రుచించడం లేదని భావిస్తోంది. ఎన్నికల తర్వాత ఇలాంటి పార్టీలు కూటమి నుంచి బయటకు వస్తాయని అంచనా వేస్తోంది. అదే జరిగితే తమకు మరింత మద్దతు లభిస్తుందని హస్తం నేతలు లెక్కలు వేసుకుంటున్నారు.లోక్సభ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో ఉన్న జేడీఎస్, టీడీపీ, జేడీయూతోపాటు మరికొన్ని పార్టీలు బయటకు వస్తాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. బీజేపీ అధిపత్యాన్ని నితీశ్కుమార్, చంద్రబాబునాయుడు, కుమారస్వామితోపాటు తటస్థంగా ఉన్న పార్టీలు కూడా సహించవని లెక్కలు వేసుకుంటున్నారు.

## మహానంది క్షేత్రంలో ఘనంగా జరిగిన వార్షిక పుష్కరోత్సవం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 14- గంగాదేవి అవతరించిన వైశాఖ శుద్ధ సప్తమిని గంగా సప్తమి అంటారు . మంగళవారం నాడు మహానంది క్షేత్రంలో ఆలయం కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజగోపురం వద్ద గంగాదేవి ఉత్సవ మూర్తిని ఆస్థానం గావించి ఉపచారములన్నీ సమర్పించి తదుపరి సాదరా ఆహ్వానంతో నంది తీర్థము(రుద్రగుండం) లోనికి తీసుకొని వెళ్ళి ప్రత్యేక అభిషేకాలు చేసి గంగమ్మకు అలంకారహారతులిచ్చి సంకల్పస్నానం నిర్వహించారు .పుష్కర స్నానానికి నంద్యాల పట్టణ వాసి కూరగాయల వితరణ చేస్తున్న మార్కెట్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

## ఉప్పొంగిన గంగా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మే 14- పట్టణంలో బొమ్మల సత్రం వద్ద ఉన్న గెస్ట్ హౌస్ ముందు పైప్ లైన్ పగిలి నీరు వృదాగా పోతుంది. పైపు పగలడము వల్ల చుట్టుపక్కల ఉన్న మురికి నీరు పైపు లైన్ లోకి వెళ్లి నీటిని కలుషితం చేస్తున్నాయని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. గత వారం లో పగిలిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఏ అధికారి కూడా కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. అదుకారులు వెంటనే స్పందించి నీటిని వృదా కాకుండా. మరియు నీరు కలిషితం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## నంద్యాల జిల్లాలో ఓటింగ్ 81-12 శాతం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు**



నంద్యాల : జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన చాంబర్లో మీడియా వాయిస్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్నారు. చిన్నచిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియంతా ప్రశాంతంగా, సజావుగా సాగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచే ఓటర్లు బార్లు తీరి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారన్నారు. జిల్లాలో 81-12 శాతం పోలింగ్ నమోదయిందని ఆయన అన్నారు . ఓటింగ్ ప్రక్రియ ముగిసిన పిదప నియోజకవర్గాల వారిగా ఓటర్ల నమోదైన వివరాలు ఆర్లగడ్డ 83-12 శాతం. శ్రీశైలం. 81-70 శాతం. నందికొట్కూరు. 81-69 శాతం. నంద్యాల. 75-00 శాతం. బనగానపల్లి. 82-29. శాతం. డోన్ 82-91 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# తిరుపతిలో టెన్షన్ టెన్షన్

తిరుపతి, మే 14చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై దాడి జరిగింది. తిరుపతి పద్మావతి కాలేజ్ సమీపంలో వెళ్తున్న పులివర్తి నానిపై వైసీపీ శ్రేణులు దాడి చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పద్మావతి యూనివర్సిటలో ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూం ఉంది. అక్కడ భద్రతను పరిశీలించేందుకు పులివర్తి నాని అక్కడి వెళ్లగా.. తిరుగు ప్రయాణంలో ఈ దాడి జరిగింది. వైసీపీ కార్యకర్తల దాడిలో నాని భద్రతా సిబ్బందికి గాయాలు అయ్యాయి. ఈ క్రమంలో పులివర్తి నాని కారు కూడా ధ్వంసం అయింది. ఆ దాడిని నిరసిస్తూ మహిళా యూనివర్సిటీ రోడ్డుపైనే నాని బైఠాయించి నిరసన తెలిపారు. వైసీపీ శ్రేణులను చెదరగొట్టేందుకు పులివర్తి నాని భద్రతా సిబ్బంది గాల్లోకి రెండు రౌండ్ల కాల్పులు కూడా జరిపారు.ఏపీలో ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ఇలాంటి పరిస్థితులు ఆగడం లేదు. పులివర్తి నానిపై జరిగిన దాడి ఘటనలో ఆయన భద్రతా సిబ్బందికి తలపై గాయం అయింది. ఈ దాడి గురించి విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పద్మావతి మహిళా యూనివర్సిటీకి చేరుకున్నారు. నిందితులు ప్రాంగణం లోపలే ఉండి ఉంటారని భావించి వారి కోసం మొత్తం గాలించారు. కానీ, ఘటన జరిగిన ప్రాంతంలో ఓ ఎరుపు రంగు హ్యుండయ్ ఆరా ంఖ 39 ఓఈ 5788 కారును టీడీపీ కార్యకర్తలు గుర్తించారు. అందులో వైసీపీ జెండాలు, కండువాలు, మద్యం బాటిళ్లు ఉండడంతో టీడీపీ నేతలు ఆ కారును పూర్తిగా ధ్వంసం చేశారు. స్ట్రాంగ్ రూం వద్ద వైసీపీ కార్యకర్తలు ఏం చేస్తున్నారని టీడీపీ నేతలు ప్రశ్నించారు.అయితే, ఈ దాడికి పాల్పడిన వ్యక్తి.. రామాపురంకు చెందిన వైసీపీ నేత భాను అతని అనుచరులు అని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. వారు పులివర్తి నాని కారుపై సుత్తి, రాడ్లతో దాడికి యత్నించినట్లుగా గన్ మ్యాన్ తెలిపారు. ఈ రాళ్ల దాడిలో గన్ మ్యాన్ ధరణి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆత్మరక్షణ కోసం గన్ మ్యాన్ ధరణి గాల్లో కాల్పులు జరిపారు. టీడీపీ నేతలు గన్ మ్యాన్ ను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## ఎమ్మిగనూరు లో ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



ఎమ్మిగనూరు టౌన్, మే 14,ఎమ్మిగనూరు పట్టణం లో స్థానిక రామస్వామి దేవాలయం నందు పట్టణ ప్రధాన కార్యదర్శి యు కె. వీరేంద్ర, ఉప్పర కులస్తుల ఆద్వర్యం లో భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా దేవాలయం నందు కులదైవం శ్రీరాముడు,ఆంజనేయ స్వామి కి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహర్షి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పర కులస్తుల ఐకమత్యం తో ఈ రోజు భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు.రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండల హరి,నరసింహులు,రమేష్,కృష్ణ,వెంకటేష్, కోటకొండ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మహాక్షేత్రంలో రహదారుల పరిశీలించిన ఏవో డి పెద్దిరాజు



శ్రీశైలం శ్రీశైల మహాక్షేత్ర పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా ఈ రోజు ఏవో డి. పెద్దిరాజు క్షేత్రపరిధిలోని పలు రహదారులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారులలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందిని చెబుతూ వాహనాల కదలికల క్రమబద్దీకరణకు ఎప్పటికపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలిని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా దేవస్థానం వైద్యశాల కూడలి, విద్యుత్ శాఖ ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయం కూడలి, యదవసత్రం కూడలి మొదలినచోట్ల వాహనాలరద్దీ ఎక్కువగా ఉంటుందని, ఈ కూడళ్ళ వద్ద వాహనాల క్రమబద్దీకరణ పకడ్బందీగా ఉండాలన్నారు.వారాంతపు సెలవురోజులు,పర్వదినాలలో వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయని చెబుతూ, ఆయా రోజులలో ముందస్తు ప్రణాళికలుతొ వాహనాల క్రమబుద్ధికరణకు చర్యలు చేపట్టాలన్నారు. వీలైనన్నీ చోట్ల రహదారుల విస్తరణకు కార్యచరణ ప్రణాళికలను రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగాన్నీ ఆదేశించారు. ఇంక వారు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ భవన సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మరూ చుట్టూ మరింత దృఢమైన కంచెను ఏర్పాటు చేయాలని కూడా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా పెద్దసత్రం ముందుభాగంలో ఎగుడుదిగుడుగల ఫ్లోరింగును తగు మరమ్మతులు చేసి చదునైన ఫ్లోరింగును ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో ఏ,ఈ మురలీధర్ రెడ్డి, ఎలక్ట్రికల్ విభాగపు ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ జైపాల్ నాయక్ , ఉద్యాన వన విశ్రాంతి అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ "బంగారు" భవిష్యత్తు కి పునాది

**ఈ ఆదర్శ పాఠశాల...ఆదర్శ పాఠశాల మరియు కళాశాల మొదటి సంవత్సరం ఇంటర్ ప్రవేశాల ఆన్లైన్ దరఖాస్తు తుది గడువు ఈ నెల 22 వరకు మాత్రమే.... సంగెపు నాగేశ్వర రావు....**



రుద్రవరం మే14 :ఆదర్శ పాఠశాల మరియు కళాశాల మొదటి సంవత్సరం ఇంటర్ ప్రవేశాలకు 2024, సంబంధించి ప్రకటన విడుదలైంది.అతి త్వరలో ముగియ నున్నది.ఈ విద్య సంవత్సరము 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు కల్పిస్తారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం వారికి మాత్రం ఈ ప్రవేశాలు ఉంటాయి. ఇందుకు సంబంధించి ఆన్ లైన్ లోనే దరఖాస్తులు చేసుకోవాలి అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపినారు.గత నెల నుంచి అప్లికేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది అని మే నెల 22వ తేదీని తుది గడువుగా ఉన్నది అని అన్నారు.పదో తరగతి అర్హత పొందిన విద్యార్థులు అందరూ తప్పకుండా రుద్రవరం ఆదర్శ పాఠశాల నందు లేదా మీ సేవ ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం పరీక్ష రాసే వారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.పదో తరగతిలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే బోధన ఉంటుందని స్పష్టం చేశారు. వీటిలో విద్యనభ్యసించేందుకు ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదని కూడా స్పష్టం చేశారు. కానీ ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.200.. ఎస్సీ/ ఎస్టీ విద్యార్థులు రూ.150 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, ఉపాధ్యాయా బృందం లేదా ఆఫీసు సిబ్బంది నీ సంప్రదించ గలరు అని అన్నారు.వివరములకు ప్రిన్సిపాల్ సెల్ నెంబర్ 98492 15 838 కి కాల్ చేసి తెలుసుకో వచ్చు అని అన్నారు. మీ బిడ్డా బంగారు భవిష్యత్తు కి బాటలు వేయాలి. అందుకే 10 వ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అందరూ తప్పకుండా కళాశాల లో జాయిన్ అవ్వాలి అని అన్నారు.

## ప్రపంచ మానవతా దినోత్సవం

**- 2024 సందర్భంగా డాక్టర్ బత్తుల సంజీవరాయుడుకు ఇండియన్ మానవతా అవార్డు బహూకరణ;**



గత 40 సంవత్సరముల నుండి అంకితభావంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీల కోసం వారి అభివృద్ధి కోసం వికలాంగుల , మహిళల , బాలల సంక్షేమం కోసం పర్యావరణ పరిరక్షణ , జంతు సంక్షేమం, నీటి సంరక్షణ , విద్యా , వైద్యాభివృద్ధి కోసం, వినియోగదారుల హక్కుల కోసం నిరంతర కృషి చేసినందుకు ప్రపంచ మానవతా దినోత్సవం - 2024 సందర్భంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు వీరి సేవలను గుర్తించి ఇండియన్ మానవ తా అవార్డును బీసీల జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడును ఎంపిక చేశారు 1990లో కర్నూలు జిల్లా కలెక్టర్ జిల్లా అవార్డుతో, 1992లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి అవార్డుతో,

# నంద్యాల జిల్లాలో ఏడు అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు టిడిపి కైవసం ఖాయం

**సార్వత్రిక ఎన్నికల సాక్షిగా పాణ్యం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాటసాని అరాచకాలకు ముగింపు నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, పాణ్యం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గౌరు చరిత వెంకటరెడ్డి**

కర్నూలు మే 14ఈనెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంటు స్థానాన్ని తెలుగుదేశం అభ్యర్థులు కైవసం చేసుకుంటున్నారని నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, పాణ్యం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత వెంకటరెడ్డి స్పష్టం చేశారు. కర్నూల్ నగరంలోని శ్రీమతి గౌరు చరిత వెంకటరెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు విసిగి వేసారి పోయారని, అందుకే ప్రజలు స్వచ్ఛందంగా ఈనెల 13న జరిగిన ఎన్నికల పోలింగ్లో అధిక సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ముఖ్యంగా పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుమారుడు తో పాటు ఆయన అనుచరులు సాగించిన అరాచక కాండ మరోసారి బహిరంగమైందని చెప్పారు. సాక్షాత్తు ఎన్నికల పోలింగ్ జరుగుతున్న వేళ ఎమ్మెల్యే కాటసాని కుమారుడు గుండాలను వెంటబెట్టుకుని పోలింగ్ కేంద్రాల వద్ద హల్చల్ చేయడం ఇందుకు నిదర్శనం అని చెప్పారు .ఎన్నికల పోలింగ్ అనంతరం శవాలు ఎగిరిపడతాయంటూ టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నించారని, కాటసాని అనుచరులు ఇంత చేస్తున్న పోలీసులు చోద్యం చూస్తూ నిలుచున్నారని చెప్పారు .కాటసాని అనుచరుల వీరంగంపై స్థానిక సీఐ లాంటి చర్యలు తీసుకోలేదని తాము ఎస్పీని సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుని తమకు భద్రత కల్పించారని వారు తెలిపారు. ఎన్నికల పోలింగ్ సందర్భంగా తమ పార్టీ నాయకులు కార్యకర్తలపై ఎమ్మెల్యే కాటసాని అనుచరులు చేసిన దౌర్జన్యాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, అక్కడ న్యాయం జరగకపోతే ప్రైవేట్ కంప్లైంట్లు వేయడంతో పాటు హైకోర్టును సైతం ఆశ్రయించి దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేలా చేస్తామని చెప్పారు. ఓర్వకల్లు మండలంలోని పాలకొల్లు గ్రామంలోని టిడిపి కార్యకర్తలు ఇళ్లపై దాడులకు ప్రయత్నం చేశారని ఈ అంశంపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190